# విజయవంతమైన సైబర్ కేఫ్, సిఎస్ సి మరియు యి కామర్స్ సర్వీసు రిటైలర్ గా వుండాలంటే ఎలా

## సైబర్ కేఫ్ , సిఎస్ సి మరియు యి కామర్స్ సర్వీసు రిటైలర్ కోసం గైడ్ :

### విషయాలు


**అధ్యాయము 1 : పరిచయం**

**అధ్యాయము:సైబర్ కేఫ్ ను విజయవంతంగా నడనపటం ఎలా :**

- కేఫ్ శుభ్రత
- హార్డ్ వేర్ శుభ్రత
- కేఫ్ మేనేజిమెంట్
- కేఫ్ సర్వేలియన్స్ సెక్యూరిటీ సిస్టమ్
- కేఫ్ ప్రమోషన్
- కస్టమర్ యొక్క గొప్ప అనుభవం

**అధ్యాయము 3 : సంపాదించుటకు నూతన అవకాశాలు కల్పించటం ఎలా :**

- మీ సర్వీస్ ఆఫర్ ను పెంచటం
- మీ కస్టమర్ బేస్ ను పెంచటం
    - మొదటిసారి ఉపయోగించేవారు
    - ఎంటర్ ప్రెన్యూర్స్ మరియు ప్రొఫెషనల్స్
    - వినోదం కోసం చూసేవారు
    - ఆటగాళ్ళు
    - విద్యార్థులు
    - డెవలపర్స్


**అధ్యాయము 1 : పరిచయం :**

ఇంటర్నెట్ కి ఇండియా మోడల్ లాంటిది ఎందుకంటే మనీకి విలువ మరియు శక్తివంతంగా "ఏమైతే ఉపయోగించామో దానికి మాత్రమే చెల్లించాలి" అనే పద్ధతి మీద ఆదాయాన్నియివ్వాలి అనే దానికనుగుణముగా చేసిన ఆలోచన మాత్రమే. కామన్ సర్వీస్ సెంటర్స్ ఇన్ ఇండియా సైబర్ కేఫ్ లు నిజమైన ఉదాహరణలు ఎందుకంటే ఇండియా- ప్రైసింగ్ మోడల్ ఇంటర్నెట్ కి ఒక మార్గము లాంటిది దానర్థం రూ 10/ 15 /20 ఒక గంటకు .

ఏమైతేనేమి, ఈ రోజు సైబర్ కేఫ్ గురించి సాధారణమైన మాటేమిటంటే సైబర్ కేఫ్ లు క్షీణించిపోతాయి మరియు వాటికి భవిష్యత్ వుండదని. ఈ నిజము ముందు ముందు ఇండియా లో వున్న ఇంటర్నెట్ యొక్క అభివృద్ధిని నెమ్మదిగా తగ్గించివేస్తుంది, కస్టమర్స్ సంఖ్య పడిపోవటం, ఈ విభాగము వైపుగా గవర్నమెంట్ ఆర్థికంగా క్రుంగిపోవటం జరుగుతుంది.

ఈ సవాళ్ళనన్నింటినీ త్రోసిపేసి, 36 % కంటే ఎక్కువమంది భారతీయులు ఇంకా అక్కడక్కడా సైబర్ కేఫ్ లద్వారా ఇంటర్నెట్ కి మార్గము కల్పించి, ఇంటర్నెట్ యికోసిస్టమ్ ఆఫ్ ఇండియా లో కఠినమైన పందెందారులుగా చేస్తుంది.

అధ్యయనాలేమి సూచిస్తున్నాయంటే 15-24 మధ్య వయస్సు గల వ్యక్తులు తరచుగా వస్తున్నారు మరియు 40 % కంటే ఎక్కువ ఉద్యోగస్తులు ఈ సైబర్ కేఫ్ ను క్రమముగా ఉపయోగిస్తున్నారు. అంతకంటే ఎక్కువగా, చాలా గంటలు తెరిచి వుంచటం వలన వారమంతటిలో ఏడురోజులు మరియు వారిపొరుగువారికనుకూలమైన ప్రదేశములో ఒకరి నుండి అందరికీ అందుబాటులో

వుండేవిధంగా సైబర్ కేఫ్ సులభమైన మార్గము కల్పిస్తుందని.

ఈ సంగతులన్నీ పరిశ్రమకి వెండిగీతను కల్పిస్తున్నాయి, ఒక చిన్న దర్శనము మీద దృష్టి నిలిపితే, యి- గవర్నెన్స్—27 మిషన్ మోడ్ ప్రాజెక్ట్స్, కస్టమర్ ఇన్ సైట్, సహాయ సహకారము వలన సైబర్ కేఫ్ లు చాలా తేలికగా చిన్న బ్రౌజింగ్ పాయింట్ నుండి పెద్ద వ్యవస్థగామారి, ఎక్కడైతే అన్ని వయస్సుల వారికి మరియు సర్వీసులు అందుబాటులో వుండే విధంగా అంటే పౌరుగువారికి సహాయకారిగా—బర్త్ సర్టిఫికెట్స్....విద్య... ప్రయాణము... అవసరతలు...వినోదం...ఆర్దికపరమైన ప్రొడక్ట్స్ లేదా ఇతర సాంఘిక అవసరతలులాంటివి.

కేఫ్ మేనేజిమెంట్ సాఫ్టువేర్ ఇన్ స్టాల్ చేయటం, సెక్యూరిటీ సిస్టమ్, లీగల్ సాఫ్టువేర్ మొదలైన వాటిలో సందేహనివృత్తి చేయటం, వలన కేఫ్ ను మరింతక్షేమముగా మరియు సురక్షితంగావుంచటానికి దోహదం చేస్తుంది అంతేకాక స్వల్పమైన దొంగతనాలు తగ్గించటం వలన కేఫ్ ను సులభంగా మేనేజి చెయ్యవచ్చు మరియు ముఖ్యంగా చట్టపరంగా కూడా.

విద్యా సర్వీసులను పరిచయం చేయుట ద్వారా కూడా సర్వీసు ఆఫరింగ్స్ ను పెంచుకోవచ్చు (కంప్యూటర్ నేర్చుకోవటం, యింగ్లీషు మాట్లాడటం, ట్యుటోరియల్ సర్వీసెస్, దూరవిద్య), యి- గవర్నెన్స్ సర్వీసులు, ట్రావెల్ సర్వీసులు, యుటిలిటీ సర్వీసులు (బిల్ పేమెంట్స్) డ్రాప్ అండ్ పిక్ సర్వీసు (కొరియర్ సర్వీసులు) మొదలైనవి, కేఫ్ లోకి రావటానికి దోహదపడతాయి, ఆఆర్ పూఉపయోగించేవారికి మరియు పిసి ఉపయోగించేవారికి.

మేము మా శక్తివంచన లేకుండా సైబర్ కేఫ్ సిఎస్ సి సోదరభావముతో సిసిఏఓఐ వారితో కలసి ఒక వేదికగా సమాచారము మరియు ప్రస్తుత పెరుగుదలను గురించిన పరిష్కారములు, సేవలు మరియు సైబర్ కేఫ్ లో అందుబాటులో వుండే శ్రేష్టమైన శిక్షణలు, ఆలాగున ఒకరికొకరు సహాయం చేసుకుంటూ సహోదరభావంతో పెరగాలని మరియు వృద్ధిలోకి రావాలని తద్వారా ఇండియాలో ఇంటర్నెట్ చొచ్చుకుని పెరగాలని పాటుపడుతున్నాము.

## చాప్టర్ 2 : సైబర్ కేఫ్ ను విజయవంతంగా నడిపించటం ఎలా

మీ వ్యాపారాన్ని విజయవంతంగా నడిపించటానికి ముఖ్యమైన మార్గమేమిటంటే మీరు నిర్వహణా ధరలను తగ్గించటం, ఇది మీ లాభాన్ని అనుహ్యంగా పెరిగేలా చేస్తుంది. మీ కస్టమర్స్ అవసరాలమీద మీ దృష్టి సారించి మరియు వారి అంచనాలను కలవటం వలన మీరు మీ కస్టమర్స్ ను ఎంచుకుని వారు తిరిగి మరల మరల వస్తారని మీకు నిశ్చయత కలుగుతుంది.

మేము మీ సైబర్ కేఫ్ విజయవంతంగా నడపటానికి కొన్ని ముఖ్యమైన విషయాలను మీతో పంచుకుంటున్నాము.

### ఏ. కేఫ్ శుభ్రత

మొదటిది మరియు ముఖ్యమైనది, సైబర్ కేఫ్ స్వంతదారునిగా మీరు తీసుకోవలసిన జాగ్రత్తేమిటంటే కేఫ్ శుభ్రత. నీట్ గా క్లీన్ గా మరియు సౌకర్యంగా మీ కేఫ్ వుంటే ఖచ్చితంగా ఎక్కువ కస్టమర్స్ ను ఆకర్షిస్తుంది. సరైన చల్లదనము, సౌకర్యవంతమైన కుర్చీలు మరియు మంచి లైటింగ్ కేఫ్ లోపల వుంటే మీ కస్టమర్స్ చాలా సేపు లోపలే వుంటారు మరియు మీరు ఎక్కువ సంపాదించుకోవచ్చు. కేఫ్ బయట ఎప్పుడూ జాగ్రత్తగా మెయిన్ టెయిన్ చేస్తూ మరియు బాగా గాలి వచ్చి సురక్షితముగా వుండేలా పరిసరాలను వుంచితే ఎవరైనా లోపలకి వస్తారు.

### బి. హార్డ్ వేర్ శుభ్రత

ప్రతి కస్టమర్ మీ కేఫ్ లోకి వచ్చేటప్పుడు మీ కంప్యూటర్స్ మరియు ఇంటర్నెట్ కనెక్షన్స్ ఎటువంటి సమస్య లేకుండా నడుస్తాయనే ఆలోచనతో వస్తారు. ఒకవేళ అవి కనక అలా చేయకపోతే, మీరు మనీని పోగొట్టుకోవటమే కాదు అదే సమయములో ఒక మంచి కస్టమర్ ని కూడా పోగొట్టుకుంటారు. అందుకే, మీ కేఫ్ విజయం, మీ గొప్ప పనితీరు, ఇంటర్నెట్ కనెక్షన్ తో పిసి చక్కగా పనిచేయటం మీద ఆధారపడివుంటుంది.

### హార్డ్ వేర్ భద్రత

మీ హార్డ్ వేర్ ను నిదానంగా ఆక్రమించే వైరస్ లనుండి మాల్ వేర్ బెదిరింపులు, స్పామ్, స్పైవేర్, ఫిషింగ్ ఎటాక్స్ మరియు ఇతర

కుట్రలనుండి కాపాడటం చాలా అవసరం, సరైన సాఫ్టువేర్ ను మీ సిస్టమ్ లో కలిగి వుండటం వలన మీరు లేటేస్ట్ అప్ డేట్స్ మరియు సపోర్ట్స్ తెచ్చుకోవటానికి దోహదం చేస్తుంది.

**మీ హార్డ్ వేర్ ను ఇంకా భద్రపరచాలంటే**

- ఫైర్ వెల్, యాంటీవైరస్ మరియు యాంటీస్పైవేర్ ప్రోగ్రామ్ ను మీ కంప్యూటర్ లో ఇన్ స్టాల్ చేయటం ద్వారా.
- ఆటోమేటిక్ డౌన్ లోడ్స్ మరియు ఆధునాతన సెక్యూరిటీ సాఫ్టువేర్ ను ఇన్ స్టాల్ చేయుట ద్వారా మీ కంప్యూటర్ ను కాన్ఫిగర్ చేయవచ్చు.
- టెంపరరీ ఫైల్స్ ను క్రమముగా తీసేయటం వలన మరియు స్కానింగ్ మీ సిస్టమ్ లో కి వైరస్ రావటానికి అవకాశముంది.
- మీ సిస్టమ్ లో నుండి మాలిసియస్ వెబ్ సైట్స్ ను బ్లాక్ చేయటం ద్వారా.
- మీ మెషీన్స్ లో నుండి క్రమముగా హిస్టరీ మరియు కుకీస్ ను తొలగించుట ద్వారా.

**సరియైన సాఫ్టువేర్, హార్డ్ వేర్ మరియు కేఫ్ లో అవసరతలు అందించటం**

మీ బడ్జెట్ మీరు సెట్ చేసిన వ్యాపారాన్ని వివరిస్తుంది, కానీ అక్కడ కొన్ని ప్రధానమైన బేసిక్ అవసరతలు వుంటాయి ( హార్డ్ వేర్, సాఫ్టువేర్ మరియు యాక్ససరీస్ ) ఇవన్నీ కేఫ్ నడపటానికి కావాలి.

**కేఫ్ లో వున్న ప్రతి కంప్యూటర్ కీ ఈ క్రింద యివ్వబడిన సామాగ్రి ఖచ్చితంగా కావాలి**

**సాఫ్టువేర్**

- నాణ్యమైన ఆపరేటింగ్ సిస్టమ్ సాఫ్టువేర్ లాంటి ఎమ్ఎస్ విండోస్ మీకు భద్రతను మరియు నమ్మకత్వాన్ని అందించడం..
- సాధారణముగా ఉపయోగించే సాఫ్టువేర్ లాంటి లైసెన్స్ కలిగిన మైక్రోసాఫ్టు ఆఫీసు లేదా ఏదైనా దానికి తగినటువంటి ఓపెన్ సాఫ్టువేర్ కస్టమర్స్ ను ఎక్కువగా ఆకర్షించటానికి మరియు వారి వివిధ అవసరాలను తీర్చటానికి ఉపయోగపడుతుంది.

  **హార్డ వేర్**
- **<u>మైక్రోప్రాసెసర్</u> :** బాగా వేగముగా వుండే ప్రాసెసర్ మీ కంప్యూటర్ లో వుండటం వలన స్పీడ్ వేగముగా మరియు మీ కస్టమర్స్ త్వరగా వాళ్ళ అప్లికేషన్స్ చేసుకోవటానికి, వెబ్ పేజీలనుండి లోడ్ మరియు ఫైల్స్ డౌన్ లోడ్ వేగముగా చేసుకోవటానికి వీలవుతుంది.

  1GHz 32—బిట్ ( x86 ) ( x 64 ) ప్రాసెసర్స్ సాధారణముగా మీ కస్టమర్స్ కి మంచి అనుభూతినిస్తాయి. దానికి మారుగా, మీరు నవీనమైన ప్రాసెసర్స్ ఎంపికచేసుకోవాలి. ( కనీసం 800 ఎమ్ హెచ్ జెడ్ ).
- **<u>హార్డ్ డిస్క్ డ్రైవ్</u> :** మీ కంప్యూటర్స్ కి తగినటువంటి హార్డ్ డిస్క్ స్టోరేజి స్పేస్ లో విస్తారమైన సాఫ్టువేర్ ప్రోగ్రామ్స్ ఇన్ స్టాల్ చేసుకునే విధంగా స్టోర్ లో వుండాలి. అది కాకుండా, మీ కస్టమర్స్ కూడా స్పేస్ వుంచాలి.
- **మెమరీ :** ఈ రోజుల్లో కస్టమర్స్ వేగము మరియు ఎక్కువ మెమరీ వున్న పిసి వుంటే, అంత వేగముగా కస్టమర్స్ కూడా ఫైల్స్ చూసుకోవటానికి లేదా ప్రోగ్రామ్స్ ఓపెన్ చేయటానికి అవకాశముంటుంది. ఇంకొక ప్రయోజనమేమిటంటే అది లోడింగ్ టైమ్ ను తక్కువ చేయాలి మరియు స్థిరముగా చేయగలగాలి, ప్రతి పిసికి కనీసం 512 ఎమ్ బి మెమరీ వుండాలనుకుంటా.
- మానిటర్స్ : ఒకవేళ సాధ్యమైతే, మీరు ఫ్లాట్ స్క్రీన్ ను అందించవచ్చు. చాలా కేసులలో మానిటర్ సైజు 17-19 అంగుళాలు వున్నా, అక్కడ చాలా సంఘటనలలో ఎక్కడైతే ఎక్కువ ఎండ్ గేమింగ్ వుంటుందో కస్టమర్స్ వాటికి పెద్ద స్క్రీన్ మీద చెల్లించటానికి యిష్టపడుతున్నారు.

  సిఆర్ టి డిస్ ప్లేస్ చాలా ఎఫెక్టివ్ ఆప్షనే కానీ అని ఏ క్యాచ్ ను తీసుకురావు, పెద్దగది మరియు తక్కువ లో తీసుకుంటే బాగుంటుంది.

- 100Mbps నెట్ వర్క్ కార్డు : మీ ప్రీమియమ్ – గ్రేడ్ కంప్యూటర్స్ కోసం ఫాస్ట్ ఈధర్ నెట్ వేగముగా వుండటానికి నెట్ వర్క్ కార్డ్స్ అందచేస్తున్నాయి.
- **వీడియోకార్డు :** పిక్చర్స్ చూసేటప్పుడు , ఆటలు ఆడేటప్పుడు లేదా వీడియో కంట్రోల్ కార్డ్ ద్వారా కంట్రోల్ చేస్తున్న వీడియోస్ వాచ్ చేస్తున్నప్పుడు దృశ్య అనుభూతి చక్కగా వుండాలి. మీరు ఎంపిక చేసుకున్న ఆప్షన్ బట్టి మీ కస్టమర్స్ కి శ్రేష్టమైన దానిని అందివ్వగలరు.

సౌండ్ కార్డ్ : మీ కేఫ్ లో స్పీకర్స్ వుండటం మీకు యిష్టం లేకపోయినా, మీ మిషన్ లో సౌండ్ కార్డులు వుండటం వలన కస్టమర్స్ కంప్యూటర్ లో ప్లగ్ చేసి, గేమ్స్, మూవీస్ మరియు లైవ్ మ్యూజిక్ లేదా వారు విఓఐపి ద్వారా వారి స్నేహితులను లేదా ఫ్యామిలీతో మాట్లాడటానికి అవకాశం వుంటుంది.

**విడిభాగాలు**

మల్టీమీడియా కీబోర్డ్ మరియు ఆప్టికల్ మౌస్ :ఆప్టికల్ మౌస్ పనిని చాలా చక్కగా నిర్వహించటానికి మరియు మల్టీమీడియా కీ బోర్డ్ కస్టమర్స్ సాధారణ మ్యూజిక్ మరియు కీ బోర్డ్ నుండి వీడియో కంట్రోల్ చేయటానికి ఒక మార్గము గా ఉపకరిస్తుంది.

**సి. కేఫ్ మేనేజిమెంట్ :**

మీ సైబర్ కేఫ్ ఒక సరియైన పద్ధతిలో నిర్వహించటం అవసరం, దానికి నమ్మకమైన సాఫ్టువేర్ మేనేజిమెంట్ ,దానిద్వారా, రోజు-రోజుకి మారే ప్రొడక్టుతో సురక్షితమైన బిల్లింగ్ మరియు సెక్యూరిటీ సిస్టమ్, మరియు డెయిలీ రికార్డ్సు మేనేజి చేయటానికి వీలవుతుంది. మంచి కేఫ్ మేనేజిమెంట్ సాఫ్టువేర్ స్వల్ప దొంగతనాలు తగ్గించటం, మరియు మంచి నిర్వహణ మరియు ఇన్ స్టాలింగ్ వలన కస్టమర్స్ మధ్యలో ఒక ధృడమైన నమ్మకాన్ని కలిగించటమే కాక వారు మోసగించబడటం లేదని తెలుసుకుంటానికి దోహదం చేస్తుంది.

**మీతో పాటు మంచి బిల్లింగ్ సిస్టమ్ కూడా అందించగలగాలి :**

- పటిష్టమైన బిల్లింగ్ మరియు రెంటల్ రేట్ సెట్- అప్ మరియు ఒవర్ రైడ్స్.
- అడ్మినిస్ట్రేటివ్ డాష్ బోర్డు ద్వారా అన్ని కంప్యూటర్స్ లో త్వరితగతిన ఆధునాతన మార్పులు
- మంచి వ్యాపార నిర్ణయాలు సులువుగా తీసుకోవటానికి ప్రి ఇన్ స్టాల్డ్ రిపోర్టింగ్

**డి. కేఫ్ మనుగడ /సెక్యూరిటీ సిస్టమ్ :**

నేషనల్ సెక్యూరిటీ విషయములో, ప్రస్తుతం కేఫ్ కి సెక్యూరిటీ విజిలెన్స్ సిస్టమ్ వుండటం చాలా అవసరం. మంచి కేఫ్ విజిలెన్స్ సిస్టమ్ సులువుగా మేనేజి చేయటానికి మరియు కేఫ్ లోనికి వచ్చే కస్టమర్సందరి రికార్డులు మెయిన్ టెయిన్ చేయటానికి మరియు అనవసరమైన వ్యక్తుల దృష్టిమరల్చటానికి అంతే కాక మంచి కస్టమర్స్ కి ఒక సురక్షితమైన ప్రదేశములోకి వచ్చామనే ఫీలింగ్ కల్పించటానికి దోహదం చేస్తుంది.

**గుర్తుంచుకోవలసిన ముఖ్యమైన పాయింట్స్ :**

- అన్ని వర్క్ స్టేషన్స్ లో లాంటివే హార్డ్ వేర్ కాన్ ఫిగరేషన్ వుందని మరియు వాటిని జాగ్రత్తగా నిర్వహిస్తూ , ఉపయోగించటానికి సులువుగా, అంటే ఒక యూనిఫార్మిటీని కలిగివుందని కస్టమర్స్ కు ఒక నిశ్చయత కలిగించాలి. క్రమముగా ఆధునాతన ప్రోగ్రామ్స్ ను తరచుగా ఉపయోగించటం ద్వారా ఎప్పటికప్పుడు మీ కంప్యూటర్స్ ను నూతనంగా వుంచాలి.
- సైబర్ కేఫ్ లో కావలసిన ప్రాధమిక అవసరతలు :
    - ప్రింటర్
    - స్కానర్
    - వెబ్ కామ్

- హెడ్ ఫోన్ మరియు మైక్రోఫోన్
- యుఎస్ బి మెమరీ కార్డ్ మరియు వివిధరకాలైన డేటా కేబుల్స్
- సిడి–ఆర్ డబ్ల్యు లేదా డివిడి బర్నర్
- అన్ ఇంటర్రప్టబుల్ పవర్ సప్లై ( యుపిఎస్ )
- సౌకర్యవంతమైన కుర్చీలు
- అత్యధిక నాణ్యత గల లైటింగ్
-
- కేఫ్ లోపల  సరియైన చల్లదనము

**యి.  కేఫ్ ప్రమోషన్**

ఏ మార్కెట్ విజయానికైనా పూర్తి వివరణతో కూడిన ప్లానింగ్ మరియు బయటకు తీసుకురావటంలో ఆధారపడివుంటుంది. మీ వ్యాపారాన్ని పెంచుకోవాలంటే, క్రొత్త కస్టమర్స్ ను ఆకర్షించే విషయాన్ని ప్రక్కనపెడితే, మీకు మొదట పటిష్టమైన ప్రణాళిక  కలిగివుండి మరియు కస్టమర్స్ దగ్గరనుండి నమ్మకత్వాన్ని సంపాదించుకోవటం, ఒకచేతితో వారికి సహాయపడటం, ఇంకొక చేతితో వారు తమకు చేసిన సహాయాన్ని ఇతరులకు తమ నోటిద్వారా మంచిని ప్రచారం చేయటం, ఇలా కస్టమర్స్ ను ఆకర్షించటం చాలా అవసరం–మరియు మీ పోటీని ఇలా విభిన్న రీతిలోమిమ్ములను మీరు ఎదుర్కోవచ్చు.
ఏదైనా ప్రమోషనల్ యాక్టివిటీ తీసుకునే ముందు, మొట్టమొదటి టాస్కేమిటంటే మీ ఏరియా గురించిన సరైన అవగాహన. ( మీ కేఫ్ వుండే ఏరియా అక్కడ మీరు తెచ్చుకునే  మీ కస్టమర్స్ ).
మీరున్న ప్రదేశము గురించి బాగా వివరముగా అర్ధం చేసుకోవటం వలన ( ఎన్ని రెసిడెన్షియల్ కాంప్లెక్స్ లు, కాలేజీలు, స్కూల్స్, హాస్పటల్స్, పార్క్స్, మార్కెట్స్ మొదలైనవి ) ఇప్పుడు మీరు మీ టార్గెట్ కి  అనుగుణమైన మార్కెటింగ్ యాక్టివిటీని ఎంపికచేసుకుని మరియు అక్కడవున్న జనులద్వారా మీ శక్తిసామర్ధ్యాలతో వ్యాపారాన్ని విజయవంతం చేసుకోగలరు.
మీ కస్టమర్స్ గురించి మీకు తెలియటం మరియు అంచనా వేయటం ( క్రమముగా వచ్చేవారు, సందర్భాన్నిబట్టి వచ్చేవారు, బాగా ఉపయోగించేవారు మొదలైనవి ) వారివలన మీరు ప్రణాళిక వేసుకోవటానికి మరియు ప్రత్యేక కార్యక్రమాలను ఆచరణలో పెట్టటానికి, అంతేకాక ప్రత్యేక వర్గాలవారికి ప్రత్యేకముగా చేయటానికి, దానివలన మీ విజయముయొక్క రేట్ పెరగటానికి అవకాశాలు ఎక్కువౌతాయి.

మీరున్న ప్రదేశము మరియు కస్టమర్స్ యొక్క పట్టు మీద ఆధారపడి, మీరు మీ వ్యాపారాన్ని పెంచుకోవటానికి కావలసిన ప్రణాళికను వేసుకోవచ్చు. మేము వ్యాపారాన్ని వృద్ధి చేయటానికి కావలసిన వాటిగురించి చర్చించిన కొన్ని మార్గాలను ఇక్కడ యిస్తున్నాము.

- **ఆఫర్స్  :** మీరు కస్టమర్స్ కి ప్రమోషనల్ ఆఫర్స్ అనగా కస్టమర్ కి ఆకృతికి తగిన వివిధ రకాలైన వాటినాధారం చేసుకుని అనగా ప్రత్యేక స్టూడెంట్ ఆఫర్స్, సీనియర్ సిటిజెన్ డిస్కౌంట్స్, హౌస్ వైఫ్ డిస్కౌంట్స్ లాంటివి ఇచ్చి విజయవంతంగా నడపవచ్చు.

- **మెంబర్ షిప్ ప్రోగ్రామ్స్ :** మీకు వివిధ రకాలైన మెంబర్ షిప్ ప్రోగ్రామ్ లను అవేమిటంటే, ఉచిత ట్రయల్ మెంబర్ షిప్స్ లేదా అంతవరకువున్న కస్టమర్స్ కి  ఫ్యామిలీ మెంబర్ షిప్స్ పరిచయం చేయవచ్చు. దీనివలన మీ కస్టమర్స్ దగ్గర బెరుకు పోయి నమ్మకత్వాన్ని పెంచుకోవచ్చు.

- ఇతర వ్యాపారాలతో కలసి ప్రోత్సాహించే ప్రచారము చేయుటవలన కొత్త కస్టమర్లను సంపాదించుకోవటానికి సహాయపడుతుంది.
- కస్టమైజ్డ్ మెయిలర్స్, ఫ్లైయర్స్ మరియు పామ్ ఫ్లెట్స్ వీటిని తయారుచేసి సరిగా పంచటం వలన క్రొత్తవారు లోనికి రావటానికి దోహదపడినవారవుతారు.
- లోకల్ మీడియా ఔట్ లెట్స్ ద్వారా ప్రచారము చేయండి—రేడియో, స్థానికి వార్తా పత్రికలు, కేబుల్ మరియు కమ్యూనిటీ మేగజైన్స్ మీ దృష్టిని సారించేలా చేస్తుంది.
- తరచుగా వచ్చే కస్టమర్స్ కి డిస్కౌంట్స్ లేదా కూపన్స్ ఆఫర్ చేయండి. మీరు పోటీలు లేదా రివార్డులు లాంటివి ఏర్పాటు చేయవచ్చు. ( ఉదా. బెస్ట్ కస్టమర్ ఆఫ్ ది మంత్ ) లేదా తరచుగా వచ్చే కస్టమర్స్ కి మెంబర్ షిప్ క్లబ్బులు ఏర్పాటు చేయండి.

**ఎఫ్. కస్టమర్ యొక్క గొప్ప అనుభవము**

మీకేఫ్ లో కస్టమర్ ఎప్పుడైతే గొప్పగా ఫీల్ అవుతాడో అప్పుడతడు మరల మరల మీ దగ్గరకు వస్తాడు. కస్టమర్ కు మంచి అనుభవం కల్పించటానికి చాలా రకాలైన పద్దతులను సృష్టించవచ్చు. వాటిలో కొన్ని ముఖ్యమైన వాటిని మీ కస్టమర్ అనుభూతి చెంది మెచ్చుకుని మరియు వారి అవసర సమయములో మీ సేవలు అందుబాటులో వున్నాయని గుర్తించి మీదగ్గరకు వచ్చే లాగ చేయాలి.

**కొన్ని సలహాలు :**

- కంప్యూటర్స్ మరియు ఇంటర్నెట్ ఉపయోగించి సాధారణ సమస్యలను తీరుస్తూ మీ సహకారాన్ని పొడిగించండి.
- ఇంటర్నెట్ ఎక్స్ ప్లోరర్ బ్రౌజర్ యొక్క ప్రతి కంప్యూటర్ లో అభిరుచుల లిస్టును కీ వర్డ్స్ ప్రకారంగా వార్తలు, క్రీడలు, మ్యూజిక్, ఫిల్మ్, విద్య మొదలైన వాటిని తయారు చేసి వుంచాలి.
- ఆన్ లైన్ జాబ్ లిస్టు సర్చ్ యింజన్ మీద వుంచాలి.
- మొబైల్ చార్జింగ్ స్టేషన్ అందించాలి
- ఖచ్చితంగా మీ వాష్ రూమ్స్ మంచిగా మరియు శుభ్రంగా వుంచారా అని నిశ్చయపరుచుకోవాలి.
- మీ కేఫ్ లో ఆహారము మరియు పానీయాలను కూడా అందచేయాలి.

ప్రధానమైన ఆలోచనేమిటంటే మీరు కస్టమర్స్ కి కావలసినవన్నీ యిచ్చి వాళ్ళు సౌకర్యముగా ఫీల్ అయితే , వారు చాలాకాలం మీతో వుంటారు మరియు ఎక్కువ మనీ ఖర్చు పెడతారు.

**అధ్యాయము 3 : నూతన సంపాదనావకాశములను కల్పించటం ఎలా**

సైబర్ కేఫ్ ను విజయవంతంగా నడిపించాలంటే, మీరు మీ ఇంటర్నెట్ మార్గము ద్వారా మీ కస్టమర్స్ కి ఆఫరింగ్స్ పొడిగించటం మరియు మీ కస్టమర్స్ ఎక్కువ మనీ మీతో కలిసి ఖర్చు చేయవచ్చని వారికి నిశ్చయత కల్పించండి.

ఎక్కువ ప్రొడక్ట్స్ అమ్మటం మరియు రోజంతా కస్టమర్ ని ఆకర్షించటం ద్వారా, మీరు వివిధ రకాలను తీసుకురావటం ద్వారా ఆర్ధిక పరిస్థితిలో కూడ మంచి మార్పుని చూడగలము.

**ఏ. సర్వీస్ ఆఫరింగ్స్ ను పెంచటం—విలువైన సర్వీసులను జతపరచటం**

ఎక్కువ వెరైటీ సర్వీసులు మరియు ప్రొడక్ట్స్ ను మీరు ఆఫర్ చేయటం వలన, ఎక్కువ కస్టమర్స్ ని ఆకర్షించటానికి రిటెయిన్ చేయటానికి వీలుంటుంది. ఆలోచనేమిటంటే, అక్కడప్రతి ఒక్కరి అవసరతలు తీర్చటానికి చాలినన్ని సేవలున్నాయి. కస్టమర్స్ మీ కేఫ్ కు రావటం వలన మొదట యూజర్స్ నుండి గేమర్స్ వారినుండి మీడియా ఆసక్తులు వారినుండి విద్యార్థులు వారి నుండి ఎంటర్ ప్రెన్యూర్స్ వారి వుండి హౌస్ వైఫ్స్ మరియు ఇంకా ఎక్కువ. ఎంత ఎక్కువ కస్టమర్స్ మీ డోర్ దగ్గరకు వస్తారో అన్ని అవకాశాలు మీరు

కల్పిస్తే ఆ విధంగా మీరు ఫీజులు, వ్యాపార ప్రొడక్ట్స్ మరియు ఇతర విలువైన సర్వీసులను జత చేయటం ద్వారా ఆర్ధిక పరంగా మీరు పెరగటానికి మార్గము తెరచినవారవుతారు.

**మీ వ్యాపారాన్ని ఆర్ధికంగా పెంచుకోవటానికి కల అవకాశాలను కొన్ని ఉదాహరణలతో మీకు క్రింద సూచించటమైనది :**

- **లాప్ టాప్ ఉపయోగించేవారికి పాస్ వర్డ్ సురక్షితమైన వై-ఫై జోన్ మరియు హాట్ స్పాట్స్ క్రియేట్ చేస్తారు :**

  వై-ఫై సర్వీసులు అందించటం వలన విస్తారమైన రేంజిలో యూజర్స్ , విద్యార్ధులనుండి ఉద్యోగస్తులు, ప్రత్యేకంగా పెద్ద నగరాలలో లేదా ప్రముఖ వీధులలో వున్న కేఫ్ లలో ఎవరైతే తమ స్వంత మిషన్ కావాలనుకుంటున్నారో వారిని ఈ విధంగా ఆకర్షించవచ్చు,
  మంచి ఆహ్వానపూరితమైన మరియు చక్కటి వాతావరణము క్రమముగా వచ్చే కస్టమర్స్ కి కల్పించటం వలన వారు సౌకర్యముగా ఫీల్ అవటమే కాక మరల రావటానికి అవకాశముంటుంది. మీరు ఇంకా విలువైన లాభాలు జతచేసి అందించటం అంటే సాఫ్టువేర్ అప్లికేషన్స్ మరియు కస్టమర్స్ కు ప్రత్యేకముగా దిన, వార మరియు నెలవారీ రేట్స్ / ప్లాన్స్ ను ఆఫర్ చేయటం వలన వారు మరల మీ దగ్గరకు రావటానికి ఉత్తేజపరిచినవారవుతారు.
- **కంప్యూటర్ సపోర్టు ద్వారా ఆఫర్ :**
  మీ స్వంత సిస్టమ్స్ నడిపించటం మరియు మెయిన్ టెయిన్ చేయటం, వలన కస్టమర్స్ కి విభిన్నమైన కంప్యూటింగ్ మరియు కన్సల్టింగ్ సర్వీసెస్ ఆఫర్ చేయటం వలన ఎవరికైతే యింట్లో కంప్యూటర్స్ వున్నాయో లేదా క్రొత్తవాటిని కొనటానికి చూస్తున్నవారికి సహాయం చేయవచ్చు. ఈ సర్వీసులు వలన అత్యధిక మార్జిన్ అవకాశాలు మరియు వాటితో పాటు అప్ డేటింగ్, డేటా రికవరీ, ఇన్స్ స్టాలేషన్స్ మరియు కాన్ ఫిగరేషన్ లాంటి వాటిని విడుదుల చేసి ఉపయోగపడవచ్చు.
- **బిజినెస్ కరస్పాండెన్స్ మరియు ప్రజంటేషన్ సర్వీసెస్ :**
  మీరు తేలికగా వాడటానికి ఉపయోగించే టెంప్లేట్స్ మరియు నైపుణ్యం గల వారిచేత చేయించినట్లుగా మార్కెట్ మెటీరియల్స్ కస్టమర్స్ కి సహాయపడే క్లిప్ ఆర్ట్ లాంటి బిజినెస్ లెటర్స్, ప్రజంటేషన్స్, సర్టిఫికేట్స్, ఫ్లైయర్స్, బ్యానర్స్, బిజినెస్ కార్డ్స్ మొదలైనవి. మీరు అందించవచ్చు. మీరు కస్టమర్స్ కి కావలసినవి అలా క్రియేట్ చేసి అందించటం వలన, మీరు సంపాదించటానికి ఒక క్రొత్త పంధాను తెరిచినవారవుతారు.
- **ప్రింటింగ్, ఫాక్సింగ్ మరియు స్కానింగ్ :**
  బేసిక్ వ్యాపారానికి కావలసిన ఆఫీసు సరఫరా చేసే విస్తారమైన వస్తువులను మరియు కన్స్యూమర్ సర్వీసెస్ లాంటివ ప్రింటింగ్, లామినేటింగ్, బైండింగ్, ఫోటో కాపీయింగ్, ఫాక్సింగ్, ఫోటో ఎడిటింగ్ మరియు స్కానింగ్ వాటిని అమ్మవచ్చు.
- **రెజ్యూమ్ కర్రిక్యూలమ్ వీటె ( సివి ) మరియు కవరింగ్ లెటర్ సర్వీసెస్ :**
  చాలమంది జాబ్ వెదుక్కునేవారు సైబర్ కేఫ్ ను విజిట్ చేస్తారు జాబ్ వివరాలకోసం. మీరు అప్పుడు వారికి కావలసిన రెజ్యూమ్ అందించటం మరియు కవర్ లెటర్ టెంప్ లేట్స్ మరియు వృత్తి సర్వీసులను అందించి వాళ్ళ జాబ్ వెదుకులాట సులభతరం చేయవచ్చు. మీరు లోకల్ రైటర్స్ లేదా వ్యాపారస్తులకి ఈ సర్వీసులు అందించటం ద్వారా మీరు భాగస్తులవటమేకాక ( ఆర్ధిక పరమైన పరిస్థితులను విచ్చిన్నం చేయటానికి ), లేదా మీ సిబ్బందిలో ఎవరినైనా ఈ దరఖాస్తులు తయారుచేయటానికి సహాయంగా జీతం యిచ్చి పెట్టుకోవచ్చు.
- **యివెంట్ పాసెస్ మరియు కన్సర్ట్ టికెట్స్ :**
- నగరములో జరిగే సంఘటనలు లేదా కన్సర్ట్స్ లేదా మూవీస్ వీటిని కూడా పాస్ లాంటివి అమ్మవచ్చు.
- **ఆహారము, పానీయాలు మేగజైన్స్ మరియు దినపత్రికలు :**
  ఈ అదనపు ఐటమ్స్ కస్టమర్స్ ను ఎంకరేజి చేయడానికి, ఆహ్వానించే వాతావరణమును కలుగచేయటం అంతేకాక కస్టమర్స్ చాలా సేపు వుండేలా చేస్తుంది.

- **డ్రాప్ బాక్సెస్ మరియు కొరియర్ సర్వీసెస్ :**
  మీరు ఏర్పాటు చేసిన వ్యాపార సేవలు కొనసాగించాలంటే మీరు ఇంటర్నెట్ కేఫ్ లో డ్రాప్ బాక్స్ లు అందుబాటులో వుంచాలి మరియు మీరు కొరియర్ సర్వీసు వారితో భాగస్తులవ్వాలి.
- **ఎంటర్ టైన్ మెంట్ సర్వీసెస్ :**
  మీరు మ్యూజిక్ డౌన్ లోడ్, సిడి బర్నింగ్ మరియు ఫోటో , వీడియో షేరింగ్. చేయవచ్చు, ఆధునాతనమైన, ప్రసిద్ది చెందిన గేమ్స్ సిడి మరియు డివిడిలతో పాటు కంపొనెంట్స్, పెన్ డ్రైవ్స్, మెమరీ కార్డ్స్ మరియు కార్డు రీడర్స్ కూడా అమ్మవచ్చు.
- **ముఖ్యమైన టిప్ ఆన్ లైన్ వ్యాల్యూ యాడెడ్ సర్వీసెస్ ( విఏఎస్ )--- ఒక విఏఎస్ యాగ్రిగేటర్ తో చిన్నపాటి అకౌంటింగ్ మరియు ఎక్కువ కాలము సంబంధం కలిగి వుండటం చాలా ముఖ్యం.**
- **ఉపయోగపడే సర్వీసులు, ట్రావెల్ టికెట్ బుకింగ్ సర్వీసులను అందచేస్తుంది :**
  మొబైల్ రిచార్జి, బిల్ పేమెంట్, రైల్ ఎయిర్ టికెట్ బుకింగ్ లాంటి సర్వీసులు ద్వారా చాల మంది కేఫ్ /సిఎస్ లకి ఆకర్షించబడి మరియు ఫుట్ బాల్స్ పెరుగుతాయి.

**ఆన్ లైన్ విద్యా సేవలు**

ఆన్ లైన్ విద్య అనేది ఇంకొక కిల్లర్ సేవ అది పిసి అవసరతను పెంచుతుంది మరియు కేఫ్ / సిఎస్ సి లో గంటలనాధారము చేసుకుని క్రొత్త విధ్యార్ధులను తీసుకువచ్చే విషయంలో జాగ్రత్త తీసుకుంటుంది.

**ఆర్ధికపరమైన ప్రొడక్ట్స్ ను అందించటం :**

క్రెడిట్ కార్డు ఇన్సూరెన్స్ లీడ్స్, షేర్ అప్లికేషన్స్ సులభము చేయుట మొదలైనవి. కేఫ్ / సిఎస్ సి కి చాలా ఫుట్ బాల్స్ మరియు ఆర్ధికముగా హెచ్చించే అవకాశము కలదు.

**బి. మీ కస్టమర్ బేస్ ని పెంచుకోండి**

మీ కస్టమర్ బేస్ ని పెంచకొనుట కొరకు, మీ ప్రస్తుత వినియోగదారుడు మరల వచ్చేటట్లు చూసుకోవాలి మరియు క్రొత్త సేవలు మరియు ఆఫరింగ్స్ తో వినియోగదారులను ఆకర్షించటంలో విజయవంతంకావాలి.

మీ కస్టమర్ బేస్ ని విస్తరించడం క్రొత్త సంభావ్యతగల ఆదాయ ఆవకాశాలకు తలుపులు తెరుచుకోనుటకు గొప్ప మార్గం. మీరు సేవలు అందించే భిన్నరకాలైన వినియోగదారుల అంశాలను పరిశీలించడం ద్వారా, మీరు అదనపు సేవలను గుర్తించగలుగుతారు, మీ వ్యాపారం మరింత విజయవంతం కావటానికి వాటిని కలుపుకోవడం ద్వారా సహాయం పొందుతారు.

**మేము ఈ క్రింద అలాంటి కొన్ని అంశాలను చర్చిస్తున్నాము:**

**మొదటి సారి వచ్చే వినియోగదారులు:**

ఎవరైతే కంప్యూటర్లకు మరియు ఇంటర్నెట్ కు క్రొత్త వారు మొదటి సారి వచ్చే వినియోగదారులు. వారు సైబర్ కేఫ్ ని ఉపయోగించి ఈమెయిల్ మరియు అన్ లైన్ రిసోర్సెస్ లను యాక్సెస్ ద్వారా స్నేహితులతో మరియు కుటుంబం తో కమ్యూనికేట్ చేయటానికి ఆసక్తి చూపుతారు. ఈ అంశం చాలా పెద్దది మరియు అపరిమితమైన సంభావ్యతను చూపుతుంది. మీ మొదటి సారి వచ్చే వినియోగదారులకు కంప్యూటర్ శిక్షణ మరియు సహాయం అందించడం ద్వారా విశ్వాసంతో కంప్యూటింగ్ ప్రారంభించటానికి అవసరమైన ఆవశ్యక నైపుణ్యాలను వృద్ధి చేయాలి. మొదటగా, మీ కేఫ్ ని సందర్శించే ఈ సంభావ్యతగల వినియోగదారుల ఎక్కువగా ఉన్నప్పుడు, వారం మొత్తం మీ పిసి అక్యూపెన్సీ ని మీరు పెంచుకోవచ్చు. రెండవదిగా, మీరు ఇలాంటి వినియోగదారులకు వారి రాజభక్తి మరియు వ్యాపారాన్ని స్వాధీనం చేసుకొని నమ్మకమైన సలహాదారుడిగా ఆ ప్రాంతంలో చూడబడతారు,

**మొదటిసారి వచ్చే వినియోగదారులకు మీరు విటిని అందించడం వల్ల ఆకర్షించవచ్చు:**

- ఒక సౌఖర్యవంతమైన, స్నేహపూర్వకమైన వాతావరణం - చాలామంది ప్రజలు క్రొత్త నైపుణ్యాలను నేర్చుకునేటప్పుడు జంకుతారు మరియు కంప్యూటర్స్ మఖ్యంగా మొదటిసారి వచ్చే వినియోగదారులకు ఒత్తిడిని కలిగిస్తుంది. ఇలాంటి వినియోగదారులను మీ మార్గంలో సౌకర్యవంతగా ఉండేటట్లు చూస్తే వారు తిరిగి రావటానికి ప్రేరేపింపబడతారు.
- మౌలిక కంప్యూటర్ శిక్షణ - మొదటి సారి వచ్చే వినియోగదారులు ఇంటర్నెట్ లో కంప్యూటర్ ని ఎలా ఉపయోగించాలి నేర్చుకోవడం మరియు మౌలిక సమాచారాన్ని కనుగొనటం వారికి కంప్యూటర్ ని ప్రారంభించటానికి సహాయపడతాయి.
- ఇంటర్నెట్ ఇవ్వజూపే అన్ని సేవల అంటే ఉద్యోగ అన్వేషణ, కమ్యూనికేట్, బిల్లుల చెల్లింపు, రిజర్వేషన్లు మరియు ఇంకా ఎక్కువ - లాంటి ప్రయోజనాలను వినియోగదారుడు వినియోగించుకోనేటట్లు నిర్ణీత ఇంటర్నెట్ శిక్షణను మీరు కలిగి ఉండాలి.
- మీరు ప్రశ్నలకు జవాబులు ఇచ్చే తెలివికల సిబ్బంది తో ఆన్-సైట్ మద్ధతు మరియు చిట్కాలను అందించాలి.
- చేయాల్సినవి మరియు చేయకూడనవి మరియు సంక్షిప్తీకరణ, షార్ట్ కట్స్, ఇంటర్నెట్ శిష్టాచారం కలుపు కొని నియమాల యొక్క "ఎ టు జెడ్ "ఇంటర్నెట్ కేఫ్ పదకోశం, వర్తించే సైబర్ చట్టం ను పిసిల ముందు అతికించడం ద్వారా వినియోగదారుడికి సహాయపడతాయి.
- మౌలిక కంప్యూటర్ భావనలు మరియు నైపుణ్యాలను నేర్పించే విస్తృత శ్రేణిలో ఆన్ లైన్ కోర్సులను మీ వినియోగదారునికి అందించండి.

**ఉపయోగపడే చిట్కాలు:**

మీరు క్రొత్త వినియోగదారులను ఆకర్షించేందుకు వివిధ రకాలైన సరిక్రొత్త కార్యకలాపాలను నిర్వహించాలి ఉదా.:

- మీరు మధ్యాహ్నకాలంలో ప్రత్యేకంగా హౌస్ వైవ్స్ కొరకు ప్రత్యేక ఇంటర్నెట్ నేర్చుకొనే కోర్సును నిర్వహించవచ్చు మరియు వారికి వంటల సైట్లు లేదా వారి పిల్లల ఇంటిపనికి సహాయపడే మొదలైన వాటిని వారికి చూపించండి.
- మీరు మీ ప్రాంతంలోని యువకులను ఇంటర్నెట్ వారికి ఏవిధంగా ప్రయోజనకారి అనేదానిమీద చర్చకు పిలువండి. వయోజనులు, వారికి సమాచారం కోసం సైట్ మీద నేర్పించడం లేదా వారికి ఉపయోగపడే / ఆసక్తిగలవి చూపించగల ప్రత్యేకమైన వయెజనుల బృందాన్ని కలిగి ఉండండి.

**పారిశ్రామికవేత్తలు & వృత్తినిపుణులు:**

ఈ రోజుల్లో చాలామంది వృత్తినిపుణులు వారి వ్యాపారాన్ని ఇంటినుండే నడిపిస్తున్నారు మరియు సైబర్ కేఫ్ ద్వారా కలుస్తున్నారు. అలాంటి ప్రజలకు అధిక వేగంకల స్థిరమైన ఇంటర్నెట్ సేవలు అవసరం. ఈ వినియోగదారుల అంశం సైబర్ కేఫ్ లను వారి వ్యాపారాల యొక్క అన్నిఅంశాలకోరకు నిర్వహిస్తారు. వ్యాపార ప్రణాళికలు రచించటం కోసమైన, క్లయింట్ లతో కమ్యూనికేటింగ్ కైనా, మార్కెటింగ్ మెటీరియల్స్ తయారుచేయటానికైనా, లేదా వ్యాపార పనుల యొక్క వైవిధ్యాన్ని బయటకు తీయటానికైనా అంటే ప్రింటింగ్, కాపీంగ్ మరియు ఫాక్సింగ్ లాంటివి నిర్వహిస్తారు.

**మీరు పారిశ్రామికవేత్తలు మరియు వృతినిపుణలను వీటి ద్వారా ఆకర్షించవచ్చు:**

- వృత్తినిపుణల కోరకు సేవలు కార్యాలయ ప్రదేశం లాగా ప్రభావంతంగా ఉండాలి, అధిక-వేగవంతమైన ఇంటర్నెట్ యాక్సెస్ మరయు వైర్ లెస్ ప్రింటింగ్ ను మీ కేఫ్ కలిగి ఉండాలి.
- మీ కేఫ్ లో హాట్ స్పాట్ నుండి యాక్సెస్ చేయగల పాస్ వర్డ్ ప్రోటెక్టెడ్ వై-ఫై ఇంటర్నెట్ కనెక్టివిటిని లేదా దగ్గరిలోని ఇంటికార్యాలయాలనుండైనా అందించాలి.
- ఇలాంటి వినియోగదారులు పనిచేసే వృత్తినిపుణుల వాతావారణాన్ని ఏర్పరచాలి మరియు వారి వ్యాపారాన్ని నిర్వహించాలి.

- వ్యాపార ఉత్తరాలు, ప్రెసెంటేషన్స్, సర్టిఫికేట్స్, ఫ్లైయర్స్, బ్యానర్స్ మరియు వ్యాపార కార్డ్స్ లాంటి ప్రోఫెషనల్- లుకింగ్ మార్కెటింగ్ మెటీరియల్స్ ను వినియోగదారుడు తయారుచేయటానికి మీరు ఈజీ-టు-యూజ్ టెంప్లేట్స్ మరియు క్లిప్ ఆర్ట్స్ ని అందించాలి.
- సర్టిఫికేషన్ కార్యక్రమాలను అందించండి. అందువల్ల వారు మరియు వారి ఉద్యోగులు ఉత్పాదకత సాఫ్టవేర్ లో ప్రావీణ్యంగలవారుగా తయారవుతారు.
- ప్రింటింగ్, ఫ్యాక్సింగ్, ఫోటోకాపీంగ్, లామినేటింగ్, బైండింగ్, స్కానింగ్ మరియు ఇతర వ్యాపార సేవలను ఇవ్వజూపండి.
- కార్యలయానికి సరఫరాలను అంటే సిడిలు మరియు డివిడిలు, పెన్ డ్రైవ్లు, మెమరీ కార్డులు మరియు కార్డ్ రీడర్ లాంటివి ఇవ్వజూపండి.

**ఉపయోగపడే చిట్కాలు:**

అవసరమైతే, ప్రాంతీయ మరియు ట్రావెలింగ్ వృత్తి నిపుణులకు వారి వ్యాపార అవసరాలను నెరవేర్చటానికి లేటెస్ట్ సాఫ్టవేర్ మరియు ఇంటర్నెట్ సామర్ధ్యం తో సిద్ధంగా ఉన్న లాప్ టాప్ లను ఎప్పుడూ అద్దెకు ఇవ్వండి.

**వినోదాన్ని కోరుకునేవారు:**

ఈ వినియోగదారుల అంశం వినోదం కోరుకు మాత్రమే సైబర్ కేఫ్ లను వాడుకుంటారు - సినిమాలు చూడటం, సంగీతాన్ని డౌన్ లోడ్ చేయడం, ఇంటర్నెట్ ని సర్ఫ్ చేయడం, ఫోటోలను స్కాన్ ,ఎడిట్ మరియు పంచుకోవటం, స్నేహితులకు మరియు కుటుంబానికి ఈ మెయిల్ చేయటం, బ్లాగ్స్ వాడడం, లైవ్ ఛాట్, సోషల్ నెట్వర్క్ గ్రూప్స్ మరియు విడియో కాన్ఫెరెన్స్ లాంటి వినోదాలను వాడుతారు.ఇలాంటి వినియోగదారులు విస్తృతమైన మీడియాను త్వరితంగా డౌన్ లోడ చేయగలిగే వేగవంతమైన మిషన్స్ మరియు అధిక వేగం గల ఇంటర్నెట్ ని ఇష్టపడతారు.

**వినోదం కోరుకునేవారికి వీటిని అందించడం ద్వారా ఆకర్షిస్తారు.:**

- వారి మెబైల్ విడియోస్ కోరకు ప్రజాదరణపొందిన పాటలు, సినిమాలు, విడియోలు, రింగ్టోన్లు, వాల్ పేపర్లు, స్క్రీన్ సేవర్లు మరియు సాఫ్ట్ వేర్లను డౌన్ లోడ్ చేయటానికి యాక్సెస్.
- తక్షణ సందేశం మరియు ఈ మెయిల్ ఉపయోగించటానికి మరియు సైనింగ్ అప్ కోసం వాడటానికి తేలికైన, దశ తరువాత ధశ ను ఇష్టపడతారు.
- మీరు ముందే డౌన్ లోడ్ చేసిన మెటరియల్ యొక్క సేకరణ ను ఎప్పుడు వినియోగదారుల హాండ్ సెటకు బదిలి చేసినప్పుడు ఛార్జ్ చేయవచ్చు.
- ఆడియోమరియు విడియో కాన్ఫరెన్సింగ్ కొరకు మంచి స్పేస్.
- ఫోటో ఎడిటింగ్, స్కానింగ్ మరియు సెండింగ్ లో సహాయం.

కేఫ్ లో ఈ వర్గపు వినియోగదారులకు నిర్ణీత వనరులను అందించవచ్చు:

**డౌన్ లోడ్స్:** యుయస్ బి పోర్ట్, డాటా కెబుల్స్, కార్డ్ రీడర్, మెబైల్ సాఫ్టవేర్.

**ఆడియో మరియు విడియో కాన్ఫెరెన్సింగ్:** వెబ్ కామ్, మెసెంజర్స్, లైవ్ సర్వీసెస్.

**ఫోటో ఎడిటింగ్:** ఆడియో/విడియో కేబుల్స్ మరియు కనవర్టర్స్, ఎడిటింగ్ టూల్స్, మీడియా ప్లేయర్స్, రియల్ ప్లేయర్ లేదా పిచ్చర్ మేనేజర్, మూవీ మేకర్, విసువల్ స్టూడియో లాంటి ఏ ఇతర సాఫ్ట్ వేర్లు.

**ఉపయోగపడే చిట్కాలు:**

ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ మరియు మీడియా వ్యక్తులను ఆకర్షించటానికి, ఫోటో ఎడిటింగ్ మరియు స్కానింగ్ కోసం ఒక ప్రదేశాన్ని అంకితం చేయటం ద్వారా ఫోటో మరియు విడియో జర్నలిస్టు కోరుకు స్థలం సృష్టించాలి. ఆసక్తిగల జర్నలిస్టు మరియు ఫిల్మ్ మేకర్స్ కి విడియో ఎడిటింగ్ మరియు సాఫ్టవేర్లను పెంపిచటంలో సహాయాన్ని మీరు అందించాలి.

**గేమర్స్:**

గేమర్స్ ఆటలు ఆడడానికి ఒంటరిగా లేదా అన్ లైన్ స్నేహితులతో సైబర్ కేఫ్కు తరుచుగా వస్తారు. సౌఖర్యవంతమైన వాతావరణ ప్రభావం మరియు వేగవంతమైన మిషన్లు వారిని ఎక్కువకాలం ఆటలు ఆడడానికి, చాటింగ్ లైవ్, మెయిలింగ్ లేదా మీడియాను చూడడానికి కేఫ్ లో కూర్చోటానికి ప్రేరేపిస్తుంది. ఈ వినియోగదారులు తరుచుగా సరిక్రొత్త గాడ్జెట్స్ కలిగి ఉండే చపలచిత్తులు. గేమర్స్ వినోదం చేత ప్రేరేపింపబడతారు కాని సైబర్ కేఫ్స్ లో అందించే సాంఘీక విలువలను ఇష్టపడతారు.

**మీరు గేమర్స్ ని వీటి ద్వారా ఆకర్షించవచ్చు.:**

- ప్రజాదరణ పొందిన గేమింగ్ టైటిల్స్ కి యాక్సెస్
- గేమర్స్ వారి స్నేహితులతో కలిసి ఉండే ఒక ప్రత్యేకమైన "గేమింగ్ జోన్" మరియు ఫాస్ట్-పేస్డ్ గేమింగ్ ని ఆనందిస్తారు. గేమర్స్ సాధారణంగా శబ్దాలు చేసేవారు కాబట్టి ఇది మీ రెగ్యులర్ వినియోగదారులకు ఇబ్బంది కలిగించకుండా ఉంటుంది.
- మల్టిప్లేయర్ గేమింగ్ టోర్నమెంట్స్ లాంటి గేమింగ్ పోటిలు కలిగి ఉండాలి వీటిలో బృందాలు బహుమతులకోసం పోటిపడాలి. గెలిచేవారి యొక్క బోర్డ్ పెట్టండి అందువల్ల అందురు గెలిచినవారిని చూస్తారు మరింత పోటికి ప్రోత్సాహిస్తారు.
- వారి మెబైల్ ఫోన్లలో తేలికగా డౌన్ లోడ్ (సాధ్యమైతే) అయ్యే గేమ్స్, వాల్ పేపర్ థీమ్స్, రింగ్టోన్స్ మరియు పాపులర్ గేమ్స్ యొక్క స్కీన్ సేవర్స్
- గేమింగ్ వర్క్ షాపు సరి క్రొత్త ఉత్పత్తులను చూపిస్తుంది. మీరు ప్రాంతీయ గేమింగ్ సాఫ్ట్వేర్ డెవలపర్స్ వచ్చి మరియు మీ వినియోగదారలకు కోరకు ప్రదర్సన ఇవ్వమని ఆహ్వానించండి.

**వనరులు:**

గేమింగ్ మిషన్స్, గేమింగ్ పరికరాలు (ఒక వేళ బాగా డిమాండ్ ఉంటే)

**ఉపయోగపడే చిట్కాలు:**

మీ ప్రదేశంలో డిమాండ్ కనుక ఉంటే, - ఒక పెద్ద -స్కీన్ టివి, అధిక- నాణ్యత గల సౌండ్ వ్యవస్థ మరియు గేమింగ్ హార్డ్ వేర్ మరియు సాఫ్ట్వేర్ లకు అంకితమయినవాటితో మీరు సినిమా ఎఫెక్ట్స్ తోటి మీ గేమింగ్ జోన్ ని సృష్టంచవచ్చు.

వారాంతాలలో ప్రత్యేకంగా రాత్రి ఆలస్యంగా గేమింగ్ టోర్నమెంట్స్ లేదా పోటిలను నిర్వహించండి.

ఐడియల్ గేమింగ్ మిషన్ కానిఫిగరేషన్:

- 1 జిబి /2జిబి హార్డ్ డ్రైవ్ తో కనీసం ఒక పెంటియమ్ 4 లేదా ఎఎమ్ డి 1.8 జిహెచ్ జి ప్రాసెసర్
- 256 యమ్ బి నివిడియా జిఫోర్స్ 6800 గ్రాఫిక్స్ కార్డ్ మరియు 22-ఇంచ్ మానిటర్
- హెడ్ ఫోన్స్ మరియు మైక్రోఫోన్స్.

**విధ్యార్ధులు:**

అన్ని వయస్సుల విధ్యార్ధులు సైబర్ కేఫ్ కి తరచుగా కమ్యూనికేట్, ఐడియాలను పంచుకోవటానికి, పరిశోధనకు, రిపోర్ట్స్ వ్రాయడానికి, క్రొత్త నైపుణ్యాలను నేర్చుకోవటానికి మరియు ఉద్యోగాలు వెతకటానికి వస్తారు. వారు సోషలైజ్ కోసం, వినోదం కోసం మరియు సంగీతం, సినిమాల డౌన్ లోడ్ కోసం కూడా ఇంటర్నెట్ యాక్సెస్ చేస్తూఉంటారు.

**విధ్యార్ధులకు వీటిని అందివ్వడం ద్వారా ఆకర్షించవచ్చు.:**

- వారి మెబైల్ పరికరాల కోసం పాపులర్ పాటలు, సినిమాలు ,విడియోలు, రింగ్టోన్లు, వాల్ పేపర్లు, స్క్రీన్ సేవర్లు మరియు సాఫ్ట్ వేర్లను డౌన్ లోడ్.చేయడం.
- రెస్యూమ్ మరియు కవర్ లెటర్స్, అలాగే ఉద్యోగ అన్వేషణకు సహాయంగా అన్ లైన్ జాబ్ ప్రొవైడర్స్ కు లింకులను.
- విద్యాసంబంధమైన సాఫ్ట్ వేర్లను యాక్సెస్ మరియు విద్యాసంబంధమైన వెబ్ సైట్లకు త్వరితంగా లింకులు
- పాఠశాల అయిపోయిన తరువాత భిన్న సబ్జెక్ట్స్ లో ఆన్ లైన్ విద్యాసంబంధమైన/ ట్యూషన్ కోర్సులు అందివ్వడం.
- ఆఫ్-పీక్ గంటలలో విద్యార్ధులకు తగ్గింపులు.
- మీ కంప్యూటర్ లో వివిధ రకాలైన భాషా ఇంటర్ ఫేస్ ప్యాక్స్ (వెర్నాక్యులర్ లాంగ్వేజ్ ఆప్షన్ లాంటివి), వివిధ భాషలలో విద్యార్ధులు నేర్చుకునే అవకాశం ఇవ్వడం.

**ఉపయోగపడే చిట్కాలు:**

మీరు మీ దగ్గరిలోని పాఠశాలలతో వారి విద్యార్ధులకు మౌలిక ఇంటర్నెట్ కోర్సులు లేదా ఆన్ లైన్ ట్యూషన్ కోర్సుల కోరకు టై-అఫ్. ఇది విద్యార్ధులకు ఇంటి వద్ద కంప్యూటర్ లేకుండా, హెూంవర్క్ అసైన్మెంట్ పూర్తిచేయటం అలాగే కంప్యూటర్ నేర్చుకోవటానికి సహాయపడుతుంది.

మీరు విద్యాసంబంధమైన వెబ్ సైట్లను బుక్ మార్క్ చేయటం ద్వారా విద్యార్ధులకు అవసరమైన వనరులను వేగంగా కనుగోనటానికి సహాయపడవచ్చు.

**డెవలపర్స్:**

డెవలపర్స్ సమగ్ర వెబ్ సొల్యూషన్స్ , రిచ్ ఇంటరాక్టివ్ మల్టీమీడియా అప్లికేషన్స్ మరియు ఇంకా చాలా వాటిని అభివృద్ధి చేయటానికి అవసరమైన పరికరాలను సైబర్ కేఫ్లను ఉపయోగించి యాక్సెస్ చేయవచ్చు,

**మీరు డెవలపర్స్ ని వీటిని అందించటం ద్వారా ఆకర్షించవచ్చు:**

- క్రొత్త డెవలపర్ అప్లికేషన్స్ , టూల్స్ మరియు తాజా విషయాలకు యాక్సెస్
- మద్దతుగా మరియు భద్రంగా ఉండే సిస్టమ్స్ మరియు సాఫ్ట్ వేర్లు.
- ప్రాంతీయ డెవలపర్స్ ని కలిపి తీసుకవచ్చే హెూస్టెడ్ కమ్యూనిటి గ్రూప్

**ఉపయోగపడే చిట్కాలు:**

పట్టీలో ఉన్న ప్రాంతీయ డెవలపర్స్ చేత మీరు వెబ్ డిజైన్ మరియు నిర్వహించే సేవలను మీ వినియోగదారులకు సేవలు అందించటానికి ప్రకటన ఇవ్వవచ్చు.ఇలాంటి విలువైన సేవల సదుపాయం ఇవ్వడం ద్వారా, మీరు మీ వ్యాపార వినియోగదారులకు సహాయపడటమే కాక, మీ డెవలపర్ వినియోగదారులకు ఆదాయాన్ని అందిస్తున్నారు.

మీరు మీ ప్రాంతీయ డెవలపర్స్ ని ఆహ్వానించి వారితో సాఫ్ట్వేర్ డెవలప్మెంట్ క్లాసులు అందించండి. ఇది క్రొత్త మరియు ఎక్కువ మంది వినియోగదారులను ఆకర్షించటానికి సహాయపడుతుంది.